విశాఖలో థర్డ్ వేవ్ కాఫీ కేఫ్లు ఏర్పాటు

విశాఖపట్నం,ఆగస్టు 28 (ఆంధ్రప్రభ): దేశంలో ప్రముఖ కాఫీ మరియు ఫుడ్ క్యుఎస్ఆర్ బ్రాండ్ గా పేరుగాంచిన థర్డ్ వేవ్ కాఫీ విశాఖపట్నం నగరంలో రెండు కేఫ్ లను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా థర్డ్ వేవ్ కాఫీ సీఈఓ రాజత్ లూథ్రా మాట్లాడుతూ వాల్తేరు రోడ్డులో కేఫ్ తో పాటు ఇనార్బిట్ మాల్లోనూ ఒక కేఫ్ మొత్తం నూతనంగా రెండు కేఫ్లను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్లోకి తమ బ్రాండ్ ప్రవేశించిందన్నారు. ఈ నూతన కేఫ్ల ప్రారంభంతో దక్షిణ భారతదేశంలో థర్డ్ వేవ్ కాఫీ బ్రాండ్కు చెందిన కేఫ్ల సంఖ్య 100కు పైగా చేరుకోగా, దేశవ్యాప్తంగా ఈ కేఫ్ నెట్వర్క్ సంఖ్య 240కు పైగా విస్తరించిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో తమ కేఫ్లను ప్రారంభించడం ద్వారా నగర ప్రజలకు థర్డ్ వేవ్ కాఫీ అనుభవాన్ని తీసుకురావడం పట్ల తాము ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు.

రూ.100 మిలియన్లను అధిగమించిన ఎన్బీబీ భారత్ కనెక్ట్ ఫారెక్స్

విశాఖపట్నం,ఆగస్టు 28 (ఆంధ్రప్రభ): నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ)కి పూర్తిగా అనుబంధ సంస్థ అయినఎన్పీసీఐ భారత్ బిల్ పే లిమిటెడ్ (ఎన్ బీబీఎల్), ఏప్రిల్ నుంచి జూలై 2026 మధ్య భారత్ కనెక్ట్ ద్వారా జరిగిన ఫారెక్స్ లావాదేవీల విలువ రూ. 100 మిలియన్లను అధిగమించి, కొత్త మైలురాయిని చేరుకున్నట్లు ప్రకటించింది. ఫారెక్స్ విభాగాన్ని 2025లో జరిగిన గ్లోబల్ ఫ్రింటెక్ ఫాస్ట్ లో భారతీయ రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ ప్రారంభించారు. ఈ సేవలో భాగంగా ఎన్ బీబీఎల్భారత్ కనెక్ట్ ఫ్లాట్ఫారమ్ను క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అభివృద్ధి చేసిన ఎఫ్ ఎక్స్ రిటైల్ తో అనుసంధానించి, పరస్పర అనుసంధానించగల డిజిటల్ ఎకోసిస్టమ్ ద్వారా వినియోగదారులకు పారదర్శకమైన, పోటీతో కూడిన ఫారెక్స్ ధరలను అందిస్తోంది.

కామిక్ కాన్ ఇండియా వేడుకకు ఆతిథ్యం ఇవ్వనున్న విశాఖ

విశాఖపట్నం, ఆగస్టు 28 (ఆంధ్రప్రభ) : భారత్లోనే అతిపెద్ద పాప్ కల్చర్ వేడుక కామిక్ కాన్ ఇండియా 2026-27 సీజన్ను తొలిసారిగా విశాఖపట్నం వేదికగా ప్రారంభించనుంది. అక్టోబర్ 10, 11 తేదీల్లో స్థానిక కలాం కన్వెన్షన్ సెంటర్లో ఈ వేడుకను నిర్వహించనున్నారు. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో పర్యటించనున్న కామిక్ కాన్ ఇండియా ప్రయాణానికి వైజాగ్ ఎడిషన్ నాంది పలకనుంది. ఈసందర్భంగా కామిక్ కాన్ ఇండియా సీఈవో, షెఫాలీ జాన్సన్ మాట్లాడుతూ... విశాఖపట్నానికి తెలుగు సినిమాలతో బలమైన అనుబంధం ఉందన్నారు.

భారత్ రాఖీ 2026 వేడుకలు

విశాఖపట్నం, ఆగస్టు 28 (ఆంధ్రప్రభ) : గత నెలలో, మీషోలో రాఖీ షాపింగ్ ఊపందుకుంది. గత ఏడాది ఇదే రాఖీ షాపింగ్ సైకిల్తో పోలిస్తే, ఈ ప్లాట్ఫామ్ ఆర్డర్లలో సుమారు 36శాతం వృద్ధిని, జీఎంవీలో సుమారు 38శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈసంవత్సరం మొత్తం రాఖీ ఆర్డర్లలో సుమారు 73శాతం మెట్రోయేతర భారతదేశం నుండే వచ్చాయి. భారతదేశంలోని అతిపెద్ద నగరాలకు ఆవల, పండుగ ఈ-కామర్స్ వృద్ధిని చిన్న పట్టణాలు ఎంత బలంగా నడిపిస్తున్నాయో ఇది స్పష్టం చేస్తోంది. టైర్ 3 అండ్ టైర్ 4 మార్కెట్ల నుండి అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదైంది.

టాటాప్లే ద్వారా హాలీవుడ్ సినిమాలకు దగ్గరైన తెలుగు ప్రేక్షకులు

విశాఖపట్నం, ఆగస్టు 28 (ఆంధ్రప్రభ) : హాలీవుడ్ సినిమాలను తెలుగు ప్రేక్షకులు చూసే విధానంలో గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు స్థానిక కథలు, భారీ బడ్జెట్ తెలుగు సినిమాలకే పరిమితమయ్యే ప్రేక్షకులు.. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి యాక్షన్, థ్రిల్లర్ సినిమాలనూ అదే ఆసక్తితో చూస్తున్నారు. ముఖ్యంగా సహజమైన తెలుగు డబ్బింగ్తో హాలీవుడ్ సినిమాలు అందుబాటులోకి రావడంతో ఈ ఆదరణ మరింత పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో హాలీవుడ్ సినిమాల వీక్షణ ధోరణిని పరిశీలిస్తే యాక్షన్, క్రైమ్, సైన్స్ ఫిక్షన్, థ్రిల్లర్ చిత్రాలకే ఎక్కువ ఆసక్తి కనిపిస్తోంది.

నేడు విద్యుత్ సరఫరా నిలివేత ప్రాంతాలు

సాగర్ నగర్, ఆగస్టు 28(ఆంధ్రప్రభ): జిసిఎంసీ 8వ వార్డు ఎండాడ 33/11 కేవీ సబ్స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఎండాడ ఫీడర్లో ఏబీ స్విచ్ల మార్పిడి, చెట్ల కొమ్మల తొలగింపు తదితర నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు.ఈ పనుల కారణంగా ఆగస్టు 29, శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమయంలో లలితానగర్, ఎండాడ మెయిన్రోడ్, ముబారక్ కాలనీ, రాజీవ్నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.వినియోగదారులు సహకరించాలని ఏపీఈపీడీసీఎల్ ఆపరేషన్ జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సింహాచలం నాయుడు కోరారు.

గాజువాక లో

ములగడ సబ్ స్టేషన్ పరిధిలో మెయింటనెన్స్ లో భాగంగా శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ ఉండదని జోన్ 2 ఇ ఇ బి కె నాయుడు తెలిపారు. సెంటెన్స్ కాలేజ్ ఏరియా, ఇండస్ట్రీ కాలనీ,రామకృష్ణాపురం, వెంకన్నపాలెం,ప్రియదర్శిని కాలనీ, జనతా కాలనీ .పలు ప్రాంతాలలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. కుర్మానపాలెం సబ్ స్టేషన్ పరిధిలో మెయింటనెన్స్లో భాగంగా శనివారం పలు ప్రాంతాలకు విద్యుత్ ఉండదని అలాగేశాత వాహన నగర్ రోడ్ నెంబర్ 1 నుండి 9, ముస్తఫా జంక్షన్,భరత్ నగర్, ఆల్ ఇండియా రేడి యో, ఐటిఐ రోడ్,గౌరీ నగర్, అశోక్ నగర్, శివాజీ నగర్, యాతపాలెం, డాక్ యార్డ్ కాలనీ, కూర్మ న్నపాలెం శివ సాయి నగర్, రాజీవ్ నగర్, వుడా పేస్ 3, రాసాలమ్మ కాలనీ.పలు ప్రాంతాలలో ఉ. 9నుంచి మ.2 వరకు విద్యుత్ ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని అధికారులు కోరారు.

CHANGE OF NAME

I, **NAKKANA ASWINI** (New Name) Residing at D.No. 45-11-43/2/1, Alluvari Veedhi, Dondaparthy, Visakhapatnam - 530016. I changed my Name from **NAKKANA ASWANI** (Old Name) to **NAKKANA ASWINI** (New Name) Hence forth I am being called as **NAKKANA ASWINI** (New Name) for all purposes.

ఇండెల్ మనీ యొక్క రూ.500 కోట్ల ఎన్సీడీ ఇష్యూకి రూ.1,759 కోట్లు పెట్టుబడులు

విశాఖపట్నం,ఆగస్టు 28 (ఆంధ్రప్రభ):ఇండెల్ మనీ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్, రేటెడ్, లిస్టెడ్, రీడీమబుల్ నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్ల (ఎన్సిడి) పబ్లిక్ ఇష్యూకు పెట్టుబడిదారుల నుండి అపూర్వమైన స్పందన లభించింది. రూ. 250 కోట్ల గ్రీన్షూ ఆప్షన్తో సహా మొత్తం రూ. 500 కోట్ల ఇష్యూ, ఆగస్టు 18, 2026న ప్రారంభమైన నాలుగు గంటల్లోనే పూర్తిగా సబ్స్క్రయిబ్ చేయబడింది. రూ. 250 కోట్ల బేస్ సైజు,అదనంగా మరో రూ. 250 కోట్ల వరకు చందాలను స్వీకరించే వెసులుబాటు కలిగిన ఈ ఇష్యూ, నిర్ణీత గడువు తేదీ కంటే ముందే ఆగస్టు 20, 2026న ముగిసింది. కంపెనీకి బేస్ ఇష్యూ పరిమాణంలో 704 శాతం కి సమానమైన రూ. 1,759 కోట్ల విలువైన బిడ్లు లభించాయి.

RBL BANK

ఆర్బిఎల్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001

శాఖ కార్యాలయం: డి.6-3-865, గ్రౌండ్ ఫ్లోర్, మైహోం జూపల్లి, గ్రీన్ పార్క్ ఎదురుగా, అమీర్పేట, హైదరాబాద్-500016.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI ACT 2002 క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదువుకొనే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (SARFAESI Act) క్రింద బ్యాంకునకు ఛార్జ్ చేయబడిన స్థిరాస్తి యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత, గ్యారంటారు (లు) మరియు తనఖాదారు (లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఆర్బిఎల్ బ్యాంక్ లిమిటెడ్ ("హామీగల రుణదాత/బ్యాంక్")నకు తనఖా ఉంచిన/ఛార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులు (ఇవన్నీ కలిపి "ఆస్తి"గా వ్యవహరించబడును) దిగువ వివరించిన విధముగా నియమావళితో చదువుకొనే SARFAESI ACT యొక్క సెక్షన్ 13 (4) మరియు సెక్షన్ 14 క్రింద బ్యాంకు యొక్క అధీకృత అధికారిచే చేపట్టబడిన **లాంఛనప్రాయ స్వాధీనత** అనుసరించి దిగువ ఇవ్వబడిన ఇ-వేలం షెడ్యూల్ ప్రకారం బిడ్లు ఆహ్వానించుట ద్వారా రూల్స్ యొక్క రూల్ 8 మరియు 9 క్రింద దిగువ వివరించిన విధముగా బ్యాంకు వారి బకాయి మొత్తాలు + వడ్డీ రాబట్టుట కొరకు **07.10.2026**న **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే"** మరియు **"అక్కడ ఏది ఉంటే అదే"** మరియు **"ఎటువంటి రుణబాధ్యత లేకుండా"** పద్ధతిన విక్రయించబడును.

పార్టీలు, చెల్లించవలసిన బకాయిలు మరియు ఆస్తి యొక్క సంక్షిప్త వివరణ

క్ర. సం.	రుణగ్రహీత / సహ రుణగ్రహీత (లు) / గ్యారంటారు(లు) పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు SARFAESI ACT క్రింద డిమాండ్ & స్వాధీనతా ప్రకటన తేది	పరిశీలన తేది & సమయం	రిజర్వ్ ధర & ఇఎండి	ఇ-వేలం తేది/ సమయం/ బిడ్ పెంపు మొత్తం	డాక్యుమెంట్ల తో పాటు బిడ్లు స్వీకరించుటకు చివరి తేది	అధీకృత అధికారి పేరు/ ఫోన్ నెం./ ఇ-మెయిల్ ఐడి
1	1. మెసర్స్ దివ్య పేపర్ ప్రొడక్ట్స్, దీని అధీకృత సంతకందారుచే ప్రాతినిథ్యం వహించబడినది, శ్రీ గరికపాటి వెంకటరత్నం, డి.నెం. 37-10-178/1, మజీద్ రోడ్, మురళీ నగర్, విశాఖపట్నం-530007 **(రుణగ్రహీత)**, 2. **శ్రీ గరకపాటి వెంకటరత్నం,** డోర్ నెం. 39-9-99/88/14, 5-బి, ఫ్లాట్ నెం. 502, 5వ అంతస్తు, ద్వారకా మురళీ అపార్ట్మెంట్, తెన్నేటి నగర్, స్కేటింగ్ పార్క్ దగ్గర, విశాఖపట్నం-530007 **వద్ద కూడా:** భాగస్వామి మెసర్స్ దివ్య పేపర్ ప్రొడక్ట్స్, డి.నెం.37-10-178/1, మజీద్ రోడ్, మురళీ నగర్, విశాఖపట్నం-530007 **(సహ-రుణగ్రహీత)**, 3. **శ్రీ వెంకట కృష్ణారావు బొడ్డు,** డోర్ నెం. 39-5-15/11, 9 ఆర్ సెక్టార్, మురళీ నగర్, విశాఖపట్నం- 530007. **వద్ద కూడా:** భాగస్వామి మెసర్స్ దివ్య పేపర్ ప్రొడక్ట్స్, డి.నెం.37-10-178/1, మజీద్ రోడ్, మురళీ నగర్, విశాఖపట్నం- 530007 **(సహ-రుణగ్రహీత)**, 4. **శ్రీ శ్రీనివాస చక్రవర్తి పొట్లూరి,** డి.నెం.7-18-8, ఫ్లాట్ నెం.39, ఫ్లాట్ నెం. బి-3, వేపా హైట్స్, కిర్లంపూడి లేఅవుట్, వాల్టాజ్ వార్డ్, ఎల్బి కాలనీ, విశాఖపట్నం-530017, **వద్ద కూడా:** భాగస్వామి మెసర్స్ దివ్య పేపర్ ప్రొడక్ట్స్, డి.నెం.37-10-178/1, మజీద్ రోడ్, మురళీ నగర్,	**రూ.1,68,82,784.66/-** (ఒక కోటి అరవై ఎనిమిది లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల ఎనభై నాలుగు రూపాయలు మరియు అరవై ఆరు పైసలు మాత్రమే) 04-02-2026 నాటికి. **డిమాండు నోటీసు తేది: 10-02-2026 లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు తేది: 08-07-2026**	**30.09.2026** న ఉ॥11.00 గం॥ల నుండి మ॥2.30 గం॥ల వరకు	**రిజర్వు ధర: ఐటం నెం.1: రూ.1,48,56,000/- (ఒక కోటి నలభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.14,85,600/- (పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) ఐటం నెం.2: రూ.1,48,56,000/- (ఒక కోటి నలభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.14,85,600/- (పద్నాలుగు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) పెంపుదల మొత్తం: రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)**	**07.10.2026** ఉ॥11.30 గం॥ల నుండి మ॥12.30 గం॥ల వరకు ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుల తో	**06-10-2026 న సా॥ 5.00 గం॥ల వరకు లేదా ఆలోపు**	**గుణశీలన్ ఎ 9600144498/ gunaseelan.a@rbl.bank.in**
	విశాఖపట్నం- 530007. **వద్ద కూడా:** డోర్ నెం.48-3-49, ఫ్లాట్ నెం. 1, 2, 3 & 4, గ్రౌండ్ ఫ్లోర్, ఏషియానా క్యాజిల్, ఫ్లాట్ నెం.127, 132, శ్రీనగర్, రామా టాకీస్ రోడ్, విశాఖపట్నం-530016 **(సహ-రుణగ్రహీత & తనఖాదారు) 5. శ్రీమతి గారపాటి భవ్యశ్రీలత,** డోర్ నెం. 39-9-99/88/14, 5-బి, ఫ్లాట్ నెం. 502, 5వ అంతస్తు, ద్వారకా మురళీ అపార్ట్మెంట్, తెన్నేటి నగర్, స్కేటింగ్ పార్క్ దగ్గర, విశాఖపట్నం-530007 **వద్ద కూడా:** భాగస్వామి మెసర్స్ దివ్య పేపర్ ప్రొడక్ట్స్, డి.నెం.37-10-178/1, మజీద్ రోడ్, మురళీ నగర్, విశాఖపట్నం-530007 **(సహ-రుణగ్రహీత)**.						
	ఆస్తి వివరాలు: ఐటం నెం.:1. శ్రీనగర్ ఏరియా, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, జేటీ ఎస్ఆర్ఓ, ద్వారకా నగర్, విశాఖపట్నం, వద్ద గల వార్డు నెం.15, అల్లిపుర వార్డు యొక్క టిఎస్ నెం.688/ఎ1 (ఇఎన్డిటి ఎస్ఎల్ నెం.277/2012/ఇఎన్డిటి/ తేది:15-02-2013 ప్రకారం ప్రత్యేక అధికారి & సమర్థ అథారిటీ అర్బన్ ల్యాండ్ సీలింగ్, విశాఖపట్నం వారిచే ఎన్ఓసి జారీచేయబడినది) కలిగి ఫ్లాట్ నెం.లు 127, 132, టిపి నెం.20/54 లో అశియానా క్యాజిల్ యొక్క స్టిల్ట్ లో మొత్తం విస్తీర్ణం 200 చ.అ.లు లో 2 కార్ల కొరకు పార్కింగ్ స్పేస్ మరియు మొదటి అంతస్తులో విస్తీర్ణం 1062 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) అసెస్మెంట్ నెం.100003/ 50739, 48-3-49/6 కలిగిన నివాస యూనిట్ నెం.4 మరియు విస్తీర్ణం 1305 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) డి.నెం.48-3-49/7, అసెస్మెంట్ నెం.100003/50740, కలిగి నివాస యూనిట్ నెం.4 కలిగిన 2 నివాస యూనిట్లతో పాటు మొత్తం విస్తీర్ణం 722.57 చ.గ.లు లేదా 604.16 చ.మీ.లలో అవిభాజ్య మరియు పేర్కొనబడని వాటా అయిన స్థల విస్తీర్ణం 73 చ.గ.లు లేదా 61.03 చ.మీ.లు (నివాస యూనిట్ నెం.4 కొరకు 40 చ.గ.ల అవిభాజ్యవాటా మరియు నివాస యూనిట్ నెం.3. కొరకు 33 చ.గ.ల అవిభాజ్యవాట) పూర్తిగా. సరిహద్దులు : **తూర్పు:** గొల్లలపాలెం గ్రామం యొక్క స్మశానవాటిక, **దక్షిణం** : 40 అడుగులు వెడల్పు రోడ్డు, **పడమర** : టి.పి. నెం.20/54 యొక్క ఫ్లాట్ నెం.లు 126 & 133, **ఉత్తరం** : 40 అడుగులు వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు నుండి పడమరకు: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 162'7 అడుగులు లేదా 49.55 మీటర్లు, మొదటి అంతస్తులో నివాస యూనిట్ నెం.4 యొక్క **సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ స్పేస్, **దక్షిణం:** జివిఎంసి రోడ్డు వైపు ఓపెన్ స్పేస్, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం:** కామన్ కారిడార్ & ఫ్లాట్ నెం.3. మొదటి అంతస్తులో నివాస యూనిట్ నెం.3 యొక్క సరిహద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నెం.4, **పడమర:** ఓపెన్ స్పేస్, ఉత్తరం: మెట్లు. **ఐటం నెం.: 2.** శ్రీనగర్ ఏరియా, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, జేటీ ఎస్ఆర్ఓ, ద్వారకా నగర్, విశాఖపట్నం వద్దగల వార్డు నెం.15, అల్లిపుర వార్డు యొక్క టి.ఎస్. నెం.688/ఎ1 (ఇఎన్డిటి ఎస్ఎల్ నెం.277/2012/ఇఎన్డిటి/ తేది:15-02-2013 ప్రకారం ప్రత్యేక అధికారి & సమర్థ అథారిటీ అర్బన్ ల్యాండ్ సీలింగ్, విశాఖపట్నం వారిచే ఎన్ఓసి జారీచేయబడినది) కలిగి ఫ్లాట్ నెం.లు 127, 132, టిపి నెం.20/54 లో అశియానా క్యాజిల్ యొక్క స్టిల్ట్ లో మొత్తం విస్తీర్ణం 200 చ.అ.లు లో 2 కార్ల కొరకు పార్కింగ్ స్పేస్ మరియు మొదటి అంతస్తులో విస్తీర్ణం 1332 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా), 48-3-49/4, అసెస్మెంట్ నెం.100003/50737 కలిగిన నివాస యూనిట్ నెం.1 మరియు విస్తీర్ణం 1026 చ.అ.ల(కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా)లో డి.నెం.48-3-49/5, అసెస్మెంట్ నెం.100003/50738 కలిగి నివాస యూనిట్ నెం.2 కలిగిన 2 నివాస యూనిట్లతో పాటు మొత్తం విస్తీర్ణం 722.57 చ.గ.లు లేదా 604.16 చ.మీ.ల లో అవిభాజ్య వాటా మరియు పేర్కొనబడని వాటా అయిన స్థల విస్తీర్ణం 71.5 చ.గ.లు లేదా 59.78 చ.మీ.లు (నివాస యూనిట్ నెం.2 కొరకు 30.5 చ.గ.ల అవిభాజ్య వాటా మరియు నివాస యూనిట్ నెం.1 కొరకు 41 చ.గ.ల అవిభాజ్యవాట) పూర్తిగా మరియు **సరిహద్దులు : తూర్పు:** గొల్లలపాలెం గ్రామం యొక్క స్మశానవాటిక, **దక్షిణం** : 40 అడుగులు వెడల్పు రోడ్డు, **పడమర** : టి.పి. నెం.20/54 యొక్క ఫ్లాట్ నెం.లు 126 & 133, **ఉత్తరం** : 40 అడుగులు వెడల్పు రోడ్డు. **కొలతలు:** తూర్పు నుండి పడమరకు: 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణానికి: 162'7 అడుగులు లేదా 49.55 మీటర్లు, మొదటి అంతస్తులో నివాస యూనిట్ నెం.2 యొక్క **సరిహద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** మెట్లు, పడమర: ఓపెన్ స్పేస్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.1 మొదటి అంతస్తులో నివాస యూనిట్ నెం.1 యొక్క **సరిహద్దులు: తూర్పు:** ఓపెన్ స్పేస్, **దక్షిణం:** కామన్ కారిడార్ & ఫ్లాట్ నెం.2, **పడమర:** ఓపెన్ స్పేస్, **ఉత్తరం:** ఓపెన్ స్పేస్.						
2	1) **శ్రీ కర్రి సత్యనారాయణ,** టి-1, డి.నెం.18-154, హరి హర హిల్స్, పెదగాదిలి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530040. **వద్ద కూడా:** శ్రీ పైడిమాంబ ఎలక్ట్రికల్ వర్క్స్, డి.నెం. 55-2-4, పాత వెంకోజీ పాలెం, హెచ్బి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530022 **(రుణగ్రహీత & తనఖాదారు)** 2) **శ్రీమతి కర్రి శిరీష,** టి-1, డి.నెం.18-154, హరి హర హిల్స్, పెదగాదిలి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 530040. **వద్ద కూడా:** డి.నెం. 55-2-4, పాత వెంకోజీ పాలెం, హెచ్బి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530022 **(సహ-రుణగ్రహీత)**.	**రూ.. 26,66,910.30/- (ఇరవై ఆరు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది వందల పది రూపాయలు మరియు ముప్పై పైసలు మాత్రమే) 05-05-2025 నాటికి. డిమాండు నోటీసు తేది: 09-05-2025 భౌతిక స్వాధీనత తేది: 10-07-2026**	**30.09.2026** న ఉ॥11.00 గం॥ల నుండి మ॥2.30 గం॥ల వరకు	**ఆస్తి-1: రూ.21,60,000/- (ఇరవై ఒక్క లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.2,16,000/- (రెండు లక్షల పదహారు వేల రూపాయలు మాత్రమే) పెంపుదల మొత్తం: రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే) ఆస్తి-2: రూ.12,96,000/- (పన్నెండు లక్షల తొంభై ఆరు వేల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.1,29,600/- (ఒక లక్షా ఇరవై తొమ్మిది వేల ఆరు వందల రూపాయలు మాత్రమే) పెంపుదల మొత్తం: రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)**	**07.10.2026** ఉ॥11.30 గం॥ల నుండి మ॥12.30 గం॥ల వరకు ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుల తో	**06-10-2026 న సా॥ 5.00 గం॥ల వరకు లేదా ఆలోపు**	**శ్రీ గుణశీలన్ ఎ 9600144498/ gunaseelan.a@rbl.bank.in**
	ఆస్తి వివరాలు: ఐటం నెం.1: విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా యొక్క పరిధిలో, చినగాదిల గ్రామం యొక్క సర్వే నెం. 69/5 క్రిందకు వచ్చే, పెదగాదిల ఏరియాలో ఉన్న ఆస్తి పన్ను అసెస్మెంట్ నెం.లు 105632, 105634, 105633, డి.నెం.18-154, 18-155, 18-156 కలిగిన "హరి హర హిల్స్" పేరుతో పిలవబడే 600 చ.అ.ల విస్తీర్ణం, 3వ అంతస్తులో ఫ్లాట్ నెం. టి-1 తోపాటు మొత్తం 416.66 చ.గ.లు లేదా 348.38 చ.మీ.ల విస్తీర్ణంలో 14 చ.గ.లు లేదా 11.70 చ.మీ.ల విస్తీర్ణం అవిభాజ్య మరియు పేర్కొనబడని వాటా స్థలము యావత్తూ. మరియు మొత్తం ఆస్తి సరిహద్దులు: **మొత్తం స్థలం యొక్క సరిహద్దులు: తూర్పు:** దొడ్డి అప్పలస్వామి ఇల్లు, **దక్షిణం:** నీలి సూర్యనారాయణ ఇల్లు, **పడమర:** 5 అడుగుల వెడల్పు త్రోవ, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు రోడ్డు. **కొలతలు:** ఈస్ట్ వింగ్: 75'-0" అడుగులు లేదా 22.86 మీ.లు, సౌత్ వింగ్ 50'-0" అడుగులు లేదా 15.24 మీ.లు, వెస్ట్ వింగ్ :75'-0" అడుగులు లేదా 22.86 మీ.లు, నార్త్ వింగ్: 50'-0" అడుగులు లేదా 15.24 మీ.లు. **3వ అంతస్తులో ఫ్లాట్ నెం.లు టి-1 యొక్క సరిహద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం.టి-2, **దక్షిణం:** ఓపెన్ సెట్ బ్యాక్ స్థలం, **పడమర:** ఓపెన్ సెట్ బ్యాక్ స్థలం, **ఉత్తరం:** ఉమ్మడి కారిడార్, మెట్లు & లిఫ్ట్. **ఐటం నెం.2:** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యొక్క పరిధిలో, చినగాదిల గ్రామం యొక్క సర్వే నెం. 69/5 భాగం ద్వారా కవర్ చేయబడిన, రాజీవ్ నగర్ వద్ద ఉన్న 3వ అంతస్తులో 400 చ.అ.ల (కామన్ ఏరియా సహా) విస్తీర్ణం ఫ్లాట్ నెం. టి-6 తోపాటు మొత్తం 416.66 చ.గ.లు లేదా 348.38 చ.మీ.ల విస్తీర్ణంలో 11.2 చ.గ.లు లేదా 9.36 చ.మీ.ల విస్తీర్ణం అవిభాజ్య మరియు పేర్కొనబడని వాటా స్థలము యావత్తూ. మరియు **మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు:** దొడ్డి అప్పలస్వామి ఇల్లు, **దక్షిణం:** నీలి సూర్యనారాయణ ఇల్లు, **పడమర:** 5 అడుగుల వెడల్పు ఉమ్మడి త్రోవ, **ఉత్తరం:** 30 అడుగుల వెడల్పు మునిసిపల్ రోడ్డు. **3వ అంతస్తులో ఫ్లాట్ నెం. టి-6 యొక్క సరిహద్దులు: తూర్పు:** ఖాళీ స్థలము, **దక్షిణం:** ఉమ్మడి కారిడార్, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.టి.5.						
3	1. **శ్రీ కొర్లపాటి చరణ్దీప్,** డి.నెం.50-81-19, సీతమ్మ పేట మెయిన్ రోడ్, వార్డు నెం.13, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026, **వద్దకూడా:** ఇం.నెం.49-28-1, మధురా నగర్, బి.వి.కె. కాలేజ్ వెనుక, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. **వద్ద కూడా:** ఇం.నెం. 17-44-16/2, పెదగంట్యాడ, కొంగపాలెం, విశాఖపట్నం-530044 **(రుణగ్రహీత & తనఖాదారు). 2. శ్రీమతి వరలక్ష్మి అనమల,** ఇం.నెం. 50-83-2/3, జిఎఫ్-3, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, సీతమ్మపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016, **వద్దకూడా:** ఇం.నెం.9-64-1, గాంధీ నగర్, నూజివీడు మండలం, నూజివీడు, క్రిష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521201 **(సహ-రుణగ్రహీత)**.	**రూ..36,39,175/- (ముప్పై ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఒక వందా డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) 26-11-2024 నాటికి. డిమాండు నోటీసు తేది: 27-11-2024 భౌతిక స్వాధీనత తేది: 08-07-2026**	**30.09.2026** న ఉ॥11.00 గం॥ల నుండి మ॥2.30 గం॥ల వరకు	**రూ..52,22,000/- (యాభై రెండు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే) ఇఎండి: రూ.5,22,200/- (ఐదు లక్షల ఇరవై రెండు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) పెంపుదల మొత్తం: రూ. 50,000/- (యాభై వేల రూపాయలు మాత్రమే)**	**07.10.2026** ఉ॥11.30 గం॥ల నుండి మ॥12.30 గం॥ల వరకు ప్రతిసారి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో	**06-10-2026 న సా॥ 5.00 గం॥ల వరకు లేదా ఆలోపు**	**శ్రీ గుణశీలన్ ఎ 9600144498/ gunaseelan.a@rbl.bank.in**
	ఆస్తి వివరాలు : ఐటం నెం.1: మొత్తం ఆస్తి విస్తీర్ణం 264 చ.గ.లు లేదా 220.73 చ.మీ.లు అందులో ఆర్సిసి భవనం గ్రౌండ్ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1600చ.అ.లు, డోర్ నెం.17-44- 16/2, అసెస్మెంట్ నెం.1086526612 కలిగి సర్వే నెం.176/1 కలిగి పెదగంట్యాడ గ్రామం, పెదగంట్యాడ మండలం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్పరిధి విశాఖపట్నం, పెదగంట్యాడ సబ్రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, విశాఖపట్నం జిల్లా వద్ద గల ఆస్తి పూర్తిగా మొత్తం ఆస్తి సరిహద్దులు దిగువ విధంగా ఉన్నవి : తూర్పు :నక్కా సింహాచలం యొక్క ఖాళీ స్థలం, దక్షిణం : డి.పద్మనాభ రెడ్డి యొక్క ఖాళీ స్థలం, పడమర : సీరపు రాజేంద్రప్రసాద్ యొక్క ఆస్తి, ఉత్తరం : రోడ్డు, కొలతలు : ఈస్ట్ వింగ్ :72 అడుగులు లేదా 21.94 మీటర్లు, సౌత్వింగ్ : 33 అడుగులు లేదా 10.05 మీటర్లు, వెస్ట్ వింగ్ : 72 అడుగులు లేదా 21.94 మీటర్లు నార్త్వింగ్ : 33 అడుగులు లేదా 10.05 మీటర్లు.						

నియమ నిబంధనలు:

(1) ఇ-వేలం అమ్మకం ఇ-వేలం పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ఉంటుంది. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనుటకు మరియు వారి బిడ్లు సమర్పించుటకు ముందు https://www.bankeauctions.com & https://www.rblbank.com/pdf-pages/news యొక్క వెబ్సైట్ పై అందుబాటులో గల వేలం యొక్క సవివర నియమనిబంధనలను పరిశీలించవలసినదిగా కోరడమైనది.

(2) బిడ్ సమర్పించుటకు ముందు ఆస్తి మరియు స్పెసిఫికేషన్ గురించి పరిశీలించుట మరియు తమంత తాము సంతృప్తి చెందుట బిడ్డర్ల బాధ్యత.

(3) ఆసక్తిగల బిడ్డర్లు లాగిన్ ఐడి మరియు పాస్వర్డు ద్వారా వెబ్పోర్టల్ https://www.bankeauctions.com (యూజర్ ఐడి మరియు పాస్వర్డులను https://www.bankeauctions.comతో పేరు నమోదు చేసుకొనుట ద్వారా ఉచితముగా పొందగలరు) ద్వారా వారి ఇఎండి వివరాలు మరియు డాక్యుమెంట్లు సమర్పించాలి. ఇఎండి **అధీకృత అధికారి, ఆర్బిఎల్ బ్యాంక్ లిమిటెడ్** వారి పేరున షెడ్యూల్డ్, కమర్షియల్ బ్యాంక్ వారిచే జారీ చేయబడిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా **06.10.2026న సా॥5.00గం॥ల** లోపు చెల్లించాలి.

(4) ఆసక్తి గల బిడ్డర్లు **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన నెం. 7291981124/25/26, సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ ధరణి క్రిష్ణ, మొబైల్ నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి**: telangana@c1india.com నుండి ఇ-వేలంపై ఆన్లైన్ శిక్షణ మరియు మద్దతు పొందగలరు మరియు ఆస్తికి సంబంధించి ఏదేని విచారణ కొరకు వారు **శ్రీ గుణశీలన్ ఎ, అధీకృత అధికారి (మొబైల్ నెం.9600144498, ఇ-మెయిల్**: gunaseelan.a@rbl.bank.in) లో సంప్రదించగలరు.

(5) బ్యాంకు యొక్క అధీకృత అధికారి దీనికి సంబంధించి ఏ కారణం చూపకుండానే ఏ సమయంలోనైనా ఏవేని లేదా అన్ని బిడ్లు అంగీకరించుట లేదా తిరస్కరించుట మరియు/ లేదా వేలం వాయిదా వేయుట / రద్దు చేయుటకు హక్కు కలిగియున్నారు మరియు దీనికి సంబంధించి అతని నిర్ణయమే తుది నిర్ణయం మరియు దానికి కట్టుబడి ఉండాలి.

SARFAESI ACT క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన

రుణగ్రహీత, గ్యారంటారు(లు) మరియు తనఖాదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఇ-వేలం తేదీ లోపు లావాదేవీ డాక్యుమెంట్ల ప్రకారం తదుపరి వడ్డీ + అపరాధం మరియు ఇతర వడ్డీ మరియు మొత్తాలతో పాటు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలి. లేనియెడల బకాయిలు రాబట్టుట కొరకు ఆస్తి వేలం వేయబడును /విక్రయించబడును.

తేది: 29-08-2026 ప్రదేశం: హైదరాబాద్ | **సం/- అధీకృత అధికారి, ఆర్బిఎల్ బ్యాంక్ లిమిటెడ్**